464) మాళవిగౌళ

ప॥ ఎందుకు విచ్చేయనేల ఇన్నియు నాలోనివే। అంది యివే చేకొనవే ఆరడి నీకేల ॥

చ॥ కాముకుడవై గోపికల బొంద బ్రియమైతే। కాముకత్వము నాయందు గలదెంతైనా।
గోమున కంసాదులపై క్రోధమే ప్రియమైతే। నాముల క్రోధ మిదివో నాలో నున్నది ॥

చ॥ లోకులచీర లీకుండేలోభమే ప్రియమైతే। యీకడ లోభము నాలో హెచ్చినదిదే।
మాకులు ముద్దులు దొబ్బేమదమే ప్రియమైతే। చేకొను మదము నాలోసేనాసేన ॥

చ॥ మఱి శిశుపాలునిపై మచ్చరమే ప్రియమైతే। మెఱయుమత్సర మిదే మించీ నాలో।
తఱి శ్రీవేంకటపతి దాసులపై మోహాము। నెఱి నీకు బ్రియమైతే నేనేకానా ॥